
భక్తి యోగం

# వరలక్ష్మి వ్రతము



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 9042020123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!



ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# వరలక్ష్మి వ్రతం

## (సంపూర్ణ వ్రతకల్పం)

ఈ శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారం స్త్రీలకు అత్యంత విశిష్టమైన రోజు. ఈ రోజు ఆచరించే వరలక్ష్మీ వ్రతం స్త్రీలకు ఐదవతనాన్ని, అష్టైయిశ్వర్యాలను కలగజేస్తుందని నమ్ముతారు. ముత్తయిదువులు శుక్రవారం తెల్లవారుజామునే లేచి శుచిగా స్నానం చేసి పూజామందిరాన్ని అలంకరించుకొని కలశం పెట్టి ఈ వ్రతం ఆచరిస్తారు. శ్రావణమాసంలో ఈవ్రతం ఆచరించడంవలన తమ కోరికలు నెరవేరతాయని స్త్రీలు నమ్ముతారు. ఇంతటి పరమ పవిత్రమైన శ్రావణ శుక్రవారం వ్రత విధానం, కథా, పూజా విధానం మీకోసం..........

## వ్రత పూర్వ వృత్తాంతం:

శ్రావణమాసంలో వచ్చే రెండవ శుక్రవారం చేసుకునే వ్రతాన్నే వరలక్ష్మి వ్రతమని అంటారు. కైలాసంలో పార్వతీ పరమేశ్వరులు ఒకరోజు పాచికలాడారు.ఆ ఆటలో పార్వతి ఓడిపోయింది దానితో పార్వతీ పరమేశ్వరులు ఇద్దరూ వాదులాడుకున్నారు. ఈ వాదాన్ని పరిష్కరించమని పార్వతీ పరమేశ్వరులు చిత్రనేమిని కోరారు. ఇరువురి వాదనలూ విన్న చిత్రనేమి పరమేశ్వరుడు గెలిచాడని చెప్పాడు. దానితో పార్వతీదేవి ఆగ్రహించి చిత్రనేమికి కుష్టు రోగం ప్రాప్తించేటట్లు శపించింది... చిత్రనేమి పార్వతీదేవిని దీనంగా ప్రార్థించి శాప విమోచనం కలిగించమని అడిగాడు. వరలక్ష్మి వ్రతమును శ్రావణ పూర్ణిమ నాటి శుక్రవారం చేసినట్టయితే నీ రోగం పోతుందని పార్వతీదేవి శాపవిమోచనం తెలియజేసింది. చిత్రనేమి ఆ విధంగా శుక్రవారం వ్రతమును ఆచరించి మేలు పొందాడు. ఈ వరలక్ష్మి వ్రతమును పార్వతీదేవి కూడా ఆచరించగా కుమార స్వామి జన్మించాడు. నందుడు, విక్రమార్కుడు ఈ వ్రతమును చేసి రాజ్యాలను పొందారని చెబుతారు. ఇది స్థూలంగా వరలక్ష్మి వ్రతం పూర్వ చరిత్ర.

## వరలక్ష్మీ పూజా ప్రారంభం:

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే,

నారాయణి ప్రియే దేవి సుప్రీతా భవ సర్వదా,

క్షీరోదార్ణవసంభూతే కమలే కమలాలయే,

సుస్థిరా భవ మే గేహే సురాసురనమస్కృతే,

వరలక్ష్మీ దేవతాం ధ్యాయామి.

తా|| కమలాసనమందు కూర్చుండినదానవు, పద్మము చేత బట్టినదానవు, సకల జనులచే కొనియాడబడు విష్ణుదేవుని భార్యవు! పాలకడలి యందు బుట్టిన దానవు, దేవాసురలచే నమస్కరింపబడినదానవు, తామర పువ్వుల యందు నివసించు దానవునైన ఓ లక్ష్మీదేవి! నీవు మాయెడ నెల్లప్పుడును ప్రేమతో వుండి, నీవు మా ఇంట శాశ్వతముగా నుండుము- అని ధ్యానము చేయవలెను.

## వ్రత విధానం:

వరలక్ష్మీ వ్రతం ఆచరించే రోజు ఉదయాన్నే తలస్నానం చేసి ఇంటిని శుభ్రం చేసుకోవాలి. ఇంట్లోని పూజ గదిని ఒక మూల మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపం పైన బియ్యపు పిండితో ముగ్గువేసి కలశం ఏర్పాటు చేసుకోవాలి. తోరాలు,అక్షతలు, పసుపు గణపతిని, పూజా సామాగ్రిని సిద్ధం చేసుకొని అమ్మవారి ఫోటోను మండపంలో వుంచాలి.

## తోరం ఇలా తయారు చేసుకోవాలి:

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాసుకోవాలి. ఆ దారమునకు ఐదు లేక తొమ్మిది ముడులతో తోరాలను తయారు చేసుకొని పీఠం వద్ద ఉంచుకోవాలి.

## కావలసిన వస్తువులు:

పసుపు,కుంకుమ, ఎర్రటి జాకెట్టు బట్ట, గంధము,పూలు, పండ్లు, ఆకులు, వక్కలు, తోరానికి అవసరమైన దారము, టెంకాయలు, దీపపు కుందులు, ఐదు వత్తులతో హారతి ఇవ్వడానికి అవసరమైన పంచహారతి,దీపారాధనకు నెయ్యి, కర్పూరం, అగరవత్తులు,బియ్యము, శనగలు.

## పూజా విధానం:

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్

ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే

అని ముందుగా గణపతిని ధ్యానించిన తరువాత ఆచమనం చేయాలి.

ఓం కేశవాయ స్వాహ: (చేతిలో నీరు తీసుకుని స్వీకరించాలి)

ఓం నారాయణాయ స్వాహా: (చేతిలో నీరు తీసుకుని స్వీకరించాలి)

ఓం మాధవాయ స్వాహా: (చేతిలో నీరు తీసుకుని స్వీకరిచాలి)

ఓం గోవిందాయనమ: (చేతులు కడుక్కోవాలి)

ఓం విష్ణవేనమ: (కళ్లు తుడుచుకోవాలి)

ఓం మధుసూదనాయ నమ:, ఓం త్రివిక్రమాయ నమ:,

ఓం వామనాయ నమ:, ఓం శ్రీధరాయ నమ:,

ఓం హృషీకేశాయ నమ:, ఓం పద్మనాభాయ నమ:

ఓం సంకర్షణాయ నమ:, ఓం వాసుదేవాయ నమ:, ఓం ప్రద్యుమ్నాయ నమ:

ఓం అనిరుద్ధాయ నమ:, ఓం పురుషోత్తమాయ నమ:, ఓం అధోక్షజాయ నమ:

ఓం నారసింహాయ నమ:, ఓం అచ్యుతాయ నమ:, ఓం జనార్ధనాయ నమ:

ఓం ఉపేంద్రాయ నమ:, ఓం హారయే నమ:, ఓం శ్రీకృష్ణాయ నమ:

ఉత్తిష్టంతు భూత పిశాచా: యేతే భూమి భారకా:

యేతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే.

అనే శ్లోకాన్ని పఠిస్తూ నాలుగు అక్షతలను వెనక్కు వేసుకోవాలి.

ఆ తరువాత ఈ కింది మంత్రం పఠిస్తూ ప్రాణాయామం చేయాలి

ఓం భూ: ఓం భువ:

ఓం సువ: ఓం మహ:

ఓం జన: ఓం తప: ఓం సత్యం ఓం తత్సవితుర్వరేణ్యం, భర్గో దేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్, ఓం మాపోజ్యోతి రసోమృతం బ్రహ్మభూర్భవస్సురోమ్.....

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభే శోభనే ముహుర్తే అద్యబ్రహ్మణ: ద్వితీయ పరార్థే శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే కలియుగే ప్రధమ పాదే జంబూ ద్వీపే భరతవర్షే, భరతఖండే, మేరో: దక్షిణదిగ్భాగే శ్రీశైలస్య.......(శ్రీశైలానికి వ్రతం చేసేవారి ఊరు ఏ దిక్కులో ఉందో, ఆ దిక్కుని-ఈశాన్యమైతే, ఈశాన్యమని చెప్పాలి.) ప్రదేశే, కృష్ణా,కావేరీ మధ్య ప్రదేశే (ఏ నదుల మధ్య ప్రాతంలో వుంటే ఆ నదుల పేర్లు చెప్పాలి) స్వగృహే/ శోభన గృహే (సొంత ఇల్లయితే స్వగృహే అని అద్దె ఇల్లయితే శోభన గృహే అని చెప్పాలి) సమస్త దేవతా, బ్రాహ్మణ, హరిహర సన్నిధౌ, వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీవిరోధి నామ సంవత్సరే దక్షిణాయనే వర్షఋతౌ శ్రావణమాసే శుక్ల పక్షే దశమ్యాయాం, భృగువాసరే శుభనక్షత్రే శుభయోగే శుభకరణే ఏవం గుణ విశేషణ విశిష్టాయం శుభతిథౌ, శ్రీమత్యా:..... గోత్రస్య.....శర్మణ: ధర్మపత్నీ శ్రీమతీ గోత్రవతీ..........(గోత్రంపేరు) .............నామధేయవతి (మీ పేరు చెప్పుకోవాలి) అస్మాకం సహకుటుంబానాం క్షేమ, స్థైర్య, ధైర్య, విజయ, అభయ, ఆయురారోగ్య, ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ, కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, సత్సంతాన సౌభాగ్య ఫలప్రాప్త్యర్థం శ్రీ వరలక్ష్మీ దేవతా ముద్దిశ్య, శ్రీ వరలక్ష్మీ దేవతా ప్రీత్యర్థం కల్పోక్త విధానేన యావచ్ఛక్తి ధ్యాన ఆవాహనాది షోషశోపచార పూజాం కరిష్యే(అంటూ కుడి చేతి మధ్య వేలుతో నీటిని తాకాలి).

## కలశ పూజ:

(పూజకు మాత్రమే ఉపయోగించే ఒక గ్లాసును గానీ, పంచపాత్రను గానీ తీసుకుని అందులో నీరు పోసి, అక్షతలు, పువ్వులు, తమలపాకులను ఉంచాలి. దానికి బయట మూడు వైపులా గంధాన్ని రాసి, కుంకుమను పెట్టాలి. ఈ విధంగా చేసి దానిపై కుడిచేయినుంచి కింది శ్లోకాన్ని పఠించాలి)

కలశస్య ముఖే విష్ణు కంఠే రుద్ర సమాశ్రితా:
మూలేతత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణా: స్థితా:
కుక్షౌ తు స్సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరా
ఋగ్వేదోథ యజుర్వేదోస్సామవేదో హ్యధర్వణ:
అంగైశ్చ స్సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితా:
ఆయాంతు లక్ష్మి పూజార్థం దురితక్షయకారకా:
గంగేచ యమునచైవ గోదావరి సరస్వతీ
నర్మదే సింధూ కావేరి జలేస్మిన్ సన్నిధిం కురు

అంటూ శ్లోకాన్ని చదివి కలశంలోని నీటిని పుష్పముతో ముంచి భగవంతుడిపైన, పూజాద్రవ్యములపైన, పూజచేయువారు తలపైన చల్లుకోవాలి. కలశపూజ అనంతరం పసుపుతో గణపతిని చేసుకుని, మండపంలో తమలపాకు పైన వుంచి, వ్రతం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా గణపతిని పూజించాలి. పూజ అనంతరము అక్షతలు తలమీద వేసుకోవాలి అనంతరం వరలక్ష్మి వ్రతాన్ని ప్రారంభించాలి.

## వరలక్ష్మి పూజ ప్రారంభం:

## ధ్యానస్తుతి:

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే
నారయణ ప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా
ధ్యానం; క్షీరోదార్ణవ సంభూతే కమలే కమలాలయే
సుస్థిరా భవమే గేహేసురాసురనమస్కృతే
శ్రీ వరలక్ష్మి దేవతాయై నమ: ధ్యాయామి
(అమ్మవారి కలశం ముందు పుష్పాలు ఉంచి నమస్కరించాలి)

### ఆవాహనం:

సర్వమంగళమాంగల్యే విష్ణువక్షస్థలాలయే
ఆవాహయామి దేవీ త్వాం సుప్రీతా భవ సర్వదా
శ్రీ వరలక్ష్మి దేవతాయై నమ: ఆవాహయామి
(కలశం ముందు అక్షతలు వేయాలి)

## రత్నసింహాసనం:

సూర్యాయుత నిభ స్ఫూర్తే స్ఫురద్రత్న విభూషితే
సింహాసనమిదం దేవీ స్థీయతాం సురపూజితే
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: నవరత్నఖచిత సింహాసనం సమర్పయామి.
(అక్షతలు లేదా పుష్పాలు ఉంచాలి).

## అర్ఘ్యం:

శుద్ధోదకం చ పాత్రస్థం గంధపుష్పాది మిశ్రితం
అర్ఘ్యం దాస్యామితే దేవీ గృహాణ సురపూజితే
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: అర్ఘ్యం సమర్పయామి.
(ఉద్ధరిణెతో నీటిని అమ్మవారికి చూపించి ముందున్న అర్ఘ్య పాత్రలో వేయాలి)

## పాద్యం:

సువాసిత జలం రమ్యం సర్వతీర్థ సముద్భవం
పాద్యం గృహాణ దేవి త్వం సర్వదేవ నమస్కృతే
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: పాద్యం సమర్పయామి
(అర్ఘ్య పాత్రలో ఓ ఉద్ధరిణెడు నీటిని వేయాలి)

## ఆచమనీయం:

సువర్ణకలశానీతం చందనాగరు సంయుతం
గృ హాణాచమనం దేవీ మయాదత్తం శుభప్రదే
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: శుద్ధాచమనీయం సమర్పయామి
(అర్ఘ్య పాత్రలో ఓ ఉద్ధరిణెడు నీటిని వేయాలి).

## పంచామృత స్నానం:

పయోదధిఘృతో పేతం శర్కరా మధు సంయుక్తం
పంచామృతస్నానమిదం గృహాణ కమలాలయే

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పంచామృత స్నానం సమర్పయామి
(తమలపాకుతో కొన్ని చుక్కల నీటిని కలశం మీద వేయాలి)

## శుద్ధోదక స్నానం:

గంగాజలం మయానీతం మహాదేవ శిరఃస్థితం
శుద్ధోదక స్నానం మిదం గృహాణ విధుసోదరి
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః శుద్ధోదక స్నానం సమర్పయామి
(తమలపాకుతో కొన్ని చుక్కలు నీటిని కలశం మీద చిలకరించాలి)
స్నానాంతరం ఆచమనీయం సమర్పయామి.
(అర్ఘ్య పాత్రలో ఓ ఉద్ధరిణెడు నీటిని వేయాలి)

## వస్త్రం:

సురార్చితాంఘ్రియుగళేదుకూల వసనప్రియే
వస్త్రయుగ్మం ప్రదాస్యామి గృహాణ హరివల్లభే
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః వస్త్రయుగ్మం సమర్పయామి
(అక్షతలు లేదా పుష్పాలు ఉంచాలి.)

## ఆభరణం:

కేయూరకంకణే దివ్యే హారనూపుమేఖలాః
విభూషణాన్యమూల్యాని గృహాణ ఋషిపూజితే
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అభరణాని సమర్పయామి.
(పుష్పాలు ఉంచాలి)

## ఉపవీతం:

తప్త హేమకృతం సూత్రం ముక్తాదామ విభూషితం
ఉపవీతమిదం దేవి గృహాణత్వం శుభప్రదే
శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఉపనవీతం సమర్పయామి
(దూదితో చేసిన సూత్రం చివరల్లో గంధం రాసి కలశానికి హారంలో అంటించాలి).

## గంధం:

కర్పూరాగరు కస్తురీ రోచనాది భిరన్వితం

గంధం దాస్యామ్యహం దేవి ప్రీత్యర్థం ప్రతిగుహ్యతామ్

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః గంధం సమర్పయామి (కలశం పై గంధం చిలకరించాలి).

## అక్షతలు:

అక్షతాన్ ధవళాన్ దేవీ శాలియాన్ స్తండులాన్ శుభాన్

హరిద్రాకుంకుమో పేతాన్ గృహ్యతామబ్ధి పుత్రకే

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అక్షతాన్ సమర్పయామి (అక్షతలు వేయాలి).

## పుష్పం:

మల్లికా జాజి కుసుమై శ్చంపకై ర్వకుళై స్తథా

శతపత్రైశ్చ కల్హా రైః పూజయామి హరిప్రియే

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః పుష్పైః పూజయామి

(అమ్మ వారి కలశం ముందు పుష్పం ఉంచాలి).

## అథాంగపూజ:

(పుష్పాలు లేదా అక్షతలతో కలశానికి పూజ చేయాలి)

ఓం చంచలాయై నమః - పాదౌ పూజయామి,

ఓం చపలాయై నమః- జానునీ పూజయామి,

ఓం పీతాంబరధరాయై నమః- నాభిం పూజయామి,

ఓం మదనమాత్రేనమః - స్తనౌ పూజయామి,

ఓం కంబుకంఠ్యై నమః -కంఠం పూజయామి,

ఓం సుముఖయైనమః - ముఖం పూజయామి,

ఓం సునేత్రాయైనమః - నేత్రౌ పూజయామి,

ఓం రమాయైనమః - కర్ణౌ పూజయామి,

ఓం కమలాయైనమః -శిరః పూజయామి,

శ్రీ వరలక్ష్మ్యైనమః -సర్వాణ్యంగాని పూజయామి.

# శ్రీ వరలక్ష్మీ అష్టోత్తర శతనామ పూజ:

(పుష్పాలతో అమ్మవారిని ఈ అష్టోత్తర శతనామాలతో పూజించాలి)

(ప్రతి పేరునకు చివర 'నమః' అనుకొనవలెను)

ఓం ప్రకృత్యై
ఓం వికృత్యై
ఓం విద్యాయై
ఓం సర్వభూతహితప్రదాయై
ఓం శ్రద్ధాయై
ఓం విభూత్యై
ఓం సురభ్యై
ఓం పరమాత్మికాయై
ఓం వాచే
ఓం పద్మాలయాయై
ఓం పద్మాయై
ఓం శుచ్యై
ఓం స్వాహాయై
ఓం స్వధాయై
ఓం సుధాయై
ఓం ధన్యాయై
ఓం హిరణ్మయ్యై
ఓం లక్ష్మ్యై
ఓం నిత్యపుష్టాయై
ఓం విభావర్యై
ఓం ఆదిత్యై
ఓం దిత్యై
ఓం దీప్తాయై
ఓం వసుధాయై
ఓం వసుధారిణ్యై

ఓం కమలాయై
ఓం కాంతాయై
ఓం క్షమాయై
ఓం క్షీరోదార్ణవ సంభవాయై
ఓం అనుగ్రహప్రదాయై
ఓం బుద్ధ్యై
ఓం అనఘాయై
ఓం హరివల్లభాయై
ఓం అశోకాయై
ఓం అమృతాయై
ఓం దీప్తాయై
ఓం లోక శోక వినాశిన్యై
ఓం ధర్మ నిలయాయై
ఓం కరుణాయై
ఓం లోకమాత్రే
ఓం పద్మ ప్రియాయై
ఓం పద్మ హస్తాయై
ఓం పద్మాక్ష్యై
ఓం పద్మ సుందర్యై
ఓం పద్మోద్భవాయై
ఓం పద్మ ముఖీయై
ఓం పద్మనాభ ప్రియాయై
ఓం రమాయై
ఓం పద్మమాలాధరాయై
ఓం దేవ్యై

ఓం పద్మి న్యై
ఓం పద్మగంధిన్యై
ఓం పుణ్యగంధాయై
ఓం సుప్రసన్నా యై
ఓం ప్రసాదాభిముఖీయై
ఓం ప్రభాయై
ఓం చంద్రవదనాయై
ఓం చంద్రాయై
ఓం చంద్ర సహోదర్యై
ఓం చతుర్భుజాయై
ఓం చంద్రరూపాయై
ఓం ఇందిరాయై
ఓం ఇందుశీతలాయై
ఓం ఆహ్లోదజనన్యై
ఓం పుష్ట్యై
ఓం శివాయై
ఓం శివకర్యై
ఓం సత్యై
ఓం విమలాయై
ఓం విశ్వజనన్యై
ఓం తుష్టయే
ఓం దారిద్ర్యనాశిన్యై
ఓం ప్రీతి పుష్కరిణ్యై
ఓం శాంతాయై
ఓం శుక్లమాల్యాంబరాయై
ఓం శ్రియై
ఓం భాస్కర్యై
ఓం బిల్వనిలయాయై
ఓం వరారోహాయై
ఓం యశస్విన్యై
ఓం వసుంధరాయై
ఓం ఉదారాంగాయై
ఓం హరిణ్యై
ఓం హేమమాలిన్యై
ఓం ధనధాన్యకర్యై
ఓం సిద్ధయే
ఓం స్త్రైణసౌమ్యాయై
ఓం శుభప్రదాయై
ఓం నృపవేశ్మగతానందాయై
ఓం వరలక్ష్మ్యై
ఓం వసుప్రదాయై
ఓం శుభాయై
ఓం హిరణ్య ప్రాకారాయై
ఓం సముద్ర తనయాయై
ఓం జయాయై
ఓం మంగళాయై
ఓం దేవ్యై
ఓం విష్ణువక్ష స్థల స్థితాయై
ఓం విష్ణుపత్న్యై
ఓం ప్రసన్నాక్ష్యై
ఓం నారాయణ సమాశ్రితాయై
ఓం దారిద్ర్య ధ్వంసిన్యై
ఓం దేవ్యై
ఓం సర్వోపద్రవ వారిణ్యై
ఓం నవదుర్గా యై
ఓం మహాకాళ్యై

ఓం బ్రహ్మ విష్ణు శివాత్మికాయై

ఓం త్రికాలజ్ఞాన సంపన్నాయై

ఓం భువనేశ్వర్యై

ఓం శ్రీ దేవ్యై

లక్ష్మ్యష్టోత్తర శతనామ పూజాం సమర్పయామి ఇతి శ్రీ లక్ష్మ్యష్టోత్తర శతనామావళి: సమాప్తా

## ధూపం:

దశాంగం గుగ్గులోపేతం సుగంధం చ సుమనోహరం

ధూపం దాస్యామి దేవేశి శ్రీ వరలక్ష్మీ గృహాణత్వం

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: - ధూపం సమర్పయామి!

## దీపం:

ఘృతాక్తవర్తి సంయుక్త మంధకారవినాశకం

దీపం దాస్యామితే దేవి గృహాణ ముదితాభవ

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: దీపం సమర్పయామి!

## నైవేద్యం:

నైవేద్యం షడ్రసోపేతం దధి మధ్వాజ్య సంయుతం

నానా భక్ష్య ఫలోపేతం గృహాణ హరివల్లభే

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: నైవేద్యం సమర్పయామి!

## పానీయం:

ఘనసార సుగంధేన మిశ్రితం పుష్పవాసితం

పానీయం గృహ్యతాం దేవి శీతలం సుమనోహరం

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: పానీయం సమర్పయామి!

## తాంబూలం:

పూగీ ఫల సమాయుక్తం నాగవల్లీ దళైర్యుతమ్

కర్పూర చూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతి గృహ్యతాం

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమ: తాంబూలం సమర్పయామి!

## నీరాజనం:

నీరాజనం మయానీతం కర్పూరేణ సమన్వితం

తుభ్యం దాస్యామ్యహం దేవి గృహ్యతాం విష్ణువల్లభే

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః నీరాజనం సమర్పయామి.

## మంత్రపుష్పం:

పద్మాసనే పద్మకరే సర్వలోకైక పూజితే

నారాయణ ప్రియే దేవీ సుప్రీతా భవ సర్వదా

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః అష్టోత్తర మంత్రపుష్పం సమర్పయామి!

## ప్రదక్షిణ నమస్కారాన్:

యానికానిచ పాపాని జన్మాంతర కృతానిచ

తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణం పదే పదే, ప్రదక్షిణం సమర్పయామి!

నమస్తే లోకజననీ నమస్తే విష్ణు వల్లభే

పాహిమాం భక్తవరదే వరలక్ష్మీ నమో నమః

శ్రీ వరలక్ష్మీ దేవతాయై నమః ఆత్మ ప్రదక్షిణ నమస్కారామ్ సమర్పయామి!

## అథ తోరగ్రంధి పూజ

| | | |
|---|---|---|
| కమలాయాయ నమః | ప్రథమగ్రంధిం | పూజయామి |
| రమాయాయ నమః | ద్వితీయ గ్రంధిం | పూజయామి |
| లోకమాత్రే నమః | తృతీయ గ్రంధిం | పూజయామి |
| విశ్వజనన్యై నమః | చతుర్ధ గ్రంధిం | పూజయామి |
| మహాలక్ష్మ్యై నమః | పంచమ గ్రంధిం | పూజయామి |
| క్షీరాబ్ధి తనయాయై నమః | షష్టి గ్రంధిం | పూజయామి |
| విశ్వసాక్షిణ్యై నమః | సప్తమ గ్రంధిం | పూజయామి |
| చంద్ర సోదర్యై నమః | అష్టమ గ్రంధిం | పూజయామి |
| హరివల్లభాయై నమః | నవమ గ్రంధిం | పూజయామి |

ఈ క్రింది మంత్రము చదువుతూ కుడిచేతికి తోరం కట్టుకోవలసినది.

## తోర బంధన మంత్రం:

బధ్నామిదక్షిణేహస్తే నవసూత్రం శుభప్రదం

పుత్రపౌత్రాభి వృద్ధించ మమసౌఖ్యం దేహిమే రమే

(ఈ మంత్రము పఠనము చేయుచు కుడిచేతికి తోరము కట్టుకొనవలయును)

## వాయన విధి:

ఏవం సంపూజ్య కళ్యాణీం వరలక్ష్మీం స్వశక్తిత:

దాతవ్యం ద్వాదాశాపూరం వాయనం హి ద్విజాయతే!

## వాయనదానమంత్రం:

ఇందిరా ప్రతిగృహ్ణాతు ఇందిరా వైదదాతిచ

ఇందిరాతార కోభాభ్యా మిందిరాయై నమో నమ:!

ఇతి పూజా విధానం సంపూర్ణం

(పూజా విధానం సంపూర్ణం)

## శ్రీ వరలక్ష్మీ వ్రత కథా ప్రారంభం:

శౌనకాది మహర్షులను ఉద్దేశించి సూత మహాముని ఇలా చెప్పారు మునులరా! స్త్రీలకు సౌభాగ్యదాయకమైన వ్రతమును ఒక దానిని పరమశివుడు పార్వతికి చెప్పాడు. లోకోపకారం కోరి ఆ వ్రతాన్ని గురించి మీకు తెలియజేస్తాను. శ్రద్ధగా వినండి. పరమేశ్వరుడు ఒకనాడు తన భస్మసింహాసనముపై కూర్చుని ఉండగా నారద మహర్షి, ఇంద్రాది దిక్పాలకులు స్తుతిస్తోత్రములతో పరమశివుడ్ని కీర్తిస్తున్నారు. ఆ మహత్తర ఆనంద సమయంలో పార్వతీదేవి పరమేశ్వరుడ్ని ఉద్దేశించి "నాథా! స్త్రీలు సర్వసౌఖ్యములు పొంది , పుత్ర పౌత్రాభివృద్ధిగా తరించుటకు తగిన వ్రతం ఒక దానిని చెప్పండి" అని అడిగింది. అందుకా త్రినేత్రుడు "దేవీ! నీవు కోరిన విధంగా స్త్రీలకు సకల శుభాలు కలిగించే వ్రతం ఒకటి ఉన్నది. అది వరలక్ష్మీ వ్రతం. దానిని శ్రావణ మాసంలో రెండవ శుక్రవారంనాడు ఆచరించాలి." అని చెప్పాడు. అప్పుడు పార్వతీ దేవి "దేవా! ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆదిదేవతలు ఎవరు చేశారు. ఈ వ్రతాన్ని ఎలా చేయాలో

వివరంగా చెప్పండని కోరింది. "కాత్యాయనీ! పూర్వకాలంలో మగధ దేశంలో విష్ణుకుండినము అనే పట్టణం ఒకటి ఉండేది. ఆ పట్టణం బంగారు కుడ్యములతో రమణీయంగా ఉండేది. ఆపట్టణంలో చారుమతి అనే ఒక బ్రహ్మణ స్త్రీ ఉండేది. అమె సుగుణవతి, వినయ విధేయతలు, భక్తి గౌరవాలు గల యోగ్యురాలు. ప్రతిరోజూ ప్రాత:కాలాన నిద్రలేచి భర్త పాదాలకు నమస్కరించుకుని ప్రాత:కాల గృహకృత్యాలు పూర్తి చేసుకుని అత్తమామలను సేవించుకుని మితంగా సంభాషిస్తూ జీవిస్తూ ఉండేది

## వరలక్ష్మి సాక్షాత్కారం:

వరలక్ష్మి వ్రతానికి ఆదిదేవతయైన వరలక్ష్మిదేవి ఒకనాటి రాత్రిసమయంలో చారుమతికి కలలో సాక్షాత్కారించింది. "ఓ చారుమతీ.. ఈ శ్రావణ పౌర్ణమి నాటికి ముందువచ్చే శుక్రవారం నాడు నన్ను పూజించు. నీవు కోరిన వరాలు, కానుకలు ఇస్తానని" చెప్పి అంతర్థానమైంది. చారుమతి చాలా సంతోషించింది. "హే జననీ! నీ కృపాకటాక్షములు కలిగిన వారు ధన్యులు. వారు సంపన్నులుగా విద్వాంసులుగా మన్నలను పొందుతారు. ఓ పావనీ! నా పూర్వజన్మ సుకృతం వల్ల నీ దర్శనం నాకు కలిగింది." అని పరిపరివిధాల వరలక్ష్మి దేవిని స్తుతించింది. అంతలోనే చారుమతి మేల్కొని, అదంతా కలగా గుర్తించి తన కలను భర్తకు, అత్తమామలకు తెలియచెప్పింది. వారు చాలా సంతోషించి, చారుమతిని వరలక్ష్మి వ్రతమును చేసుకోవలసిందని చెప్పారు. ఊరిలోని వనితలు చారుమతి కలను గురించి విన్నవారై పౌర్ణమి ముందు రాబోయే శ్రావణ శుక్రవారం రోజున పట్టణంలోని స్త్రీలందరూ ఉదయాన్నే లేచి తలారా స్నానం చేసి పట్టు వస్త్రాలు ధరించి చారుమతి గృహానికి చేరుకున్నారు. చారుమతి తన గృహంలో మండపం ఏర్పరచి ఆ మండపం పై బియ్యంపోసి పంచపల్లవాలైన రావి, జువ్వి, మర్రి, మామిడి, ఉత్తరేణి మొదలైన ఆకులతో కలశం ఏర్పాటు చేసి వరలక్ష్మిదేవిని సంకల్పవిధులతో "సర్వమంగళమాంగళ్యే శివే సర్వార్థసాధికే శరణ్యే త్రయంబకే దేవీ నారాయణి నమోస్తుతే" అంటూ ఆహ్వానించి ప్రతిష్ఠించుకన్నారు. (శక్తి కొలదీ బంగారు, వెండి, రాగి, మట్టి మూర్తులను ప్రతిష్ఠించుకోవచ్చు) అమ్మవారిని షోడశోపచారాలతో పూజించారు. భక్ష్య, భోజ్యాలను నివేదించారు. తొమ్మిది పోగుల తోరమును చేతికి కట్టుకున్నారు. ప్రదక్షిణ నమస్కారాలు చేశారు.

ఉత్తమమైన ఈ వ్రతమును బ్రాహ్మణాది నాలుగు జాతుల వారును జేయవచ్చును. అట్లు చేసినచో సర్వసౌభాగ్యములును కలిగి సుఖముగానుందురు. ఈ కథను వినువారలకు, చదువువారలకు వరలక్ష్మీ వ్రత ప్రసాదము వలన సకల సుఖములు కలుగును.

## మంగళహారతి:

రమణికి మంగళమనరే.

కమలనయనకు నిటురమణమదకుంజరయానకూ

సాధు సుకృత నిదానకు సిరులనింపు బింబాననకు

కరకమలముక్త భక్తాభిమానికి ।। రమణికి।।

లలితపల్లవపాణికి నీలజలధర నిభవేణికి,

జలలోచను రాణికి, సాధుగుణ శ్రేణికి

కలుము లీనెడి మొలకనవ్వులు

కులుకు కలికికి తలిరుబుణికి ।।రమణికి।।

సారసదళనేత్రకు సౌమ్యాధరకు శోభనగాత్రికి

భూరికరుణా ధాత్రికి సమజితామైత్రికి,

సకల దురితాలవిత్రికి క్షీరసాగర పుత్రికి ।। రమణికి।।

రమకు, పోషితాశ్రితలోకకు

శ్రీఘ్రముగనీయవే రత్న వధూమణికి

పోషితాశ్రితలోకాలకూ దురితావనదాహకు,

శేషదాసాన సరోరుహ శ్రీకరవార్ధి

గమనలోలకు రమకు రమణికి మంగళమనరే.

## లక్ష్మీ స్తోత్రం:

శ్లో॥ లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీం
దాసీభూత సమస్తదేవవనితాం లోకైక దీపాంకురాం
శ్రీ మన్మందకటాక్ష లబ్ద విభవ ద్బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుంద ప్రియామ్

## శ్రీ మహాలక్ష్మ్యష్టకమ్:

నమస్తేస్తు మహామాయే శ్రీ పీతే సురపూజితే,
శంఖచక్ర గదాహస్తే మహాలక్ష్మీ నమోస్తుతే

నమస్తే గరుడారూఢే డోలాసుర భయంకరి,
సర్వపాపహరే దేవీ మహాలక్ష్మీ నమోస్తుతే

సర్వజ్ఞే సర్వవరదే సర్వదుష్ట భయంకరీ,
సర్వపాపహరే దేవీ మహాలక్ష్మీ నమోస్తుతే

సిద్ధి బుద్ధి ప్రదే దేవీ భుక్తి ముక్తి ప్రదాయినీ,
మంత్రమూర్తే సదాదేవీ మహాలక్ష్మీ నమోస్తుతే

ఆద్యంత రహితే, దేవీ ఆదిశక్తి మహేశ్వరీ,
యోగజ్ఞే యోగసంభూతే మహాలక్ష్మీ నమోసుతే

స్థూల సూక్ష్మే మహారౌద్రే మహాశక్తి మహోదరే,
మహాపాహరే దేవీ మహాలక్ష్మీ నమోస్తుతే

పద్మాసన స్థితే దేవీపరబ్రహ్మస్వరూపిణీ,
పరమేశీ జగన్మాత ర్మహాలక్ష్మీ నమోస్తుతే

శ్వేతాంబర ధరే దేవీ నానాలంకార భూషితే,
జగస్థితే జగన్మాత ర్మహాలక్ష్మి నమోస్తుతే

మహాలక్ష్మ్యష్టకం స్తోత్రం యః పఠేద్భక్తిమాన్నరః,
సర్వసిద్ధిమవాప్నోతిరాజ్యం ప్రాప్నోతి సర్వదా
ఏకకాలే పఠేన్నిత్వం మహాపాపవినాశనమ్
ద్వికాలం యః పఠేన్నిత్యం ధనధాన్య సమన్వితమ్
త్రికాలం యః పఠేన్నిత్యం మహాశత్రు వినాశనం
మహాలక్ష్మి ర్భవేన్నిత్యం ప్రసన్నావరదా శుభా
ఇత్యింద్రకృత మహాలక్ష్మ్యష్టకస్తవం సంపూర్ణం.

ఫలశ్రుతి: సర్వసంకటనాశనము, ఇష్టకామ్యార్థ సిద్ధి, ఉద్యోగలాభం, రాజభోగం, సర్వపాపవినాశనము, అష్టయిశ్వర్య ప్రాప్తి.